# అడల్ట్స్ ఓన్లీ కథ



# విరహ మనోహారం

''పోస్ట్!''

పెరట్లో మల్లెపందిరిని సరి చేస్తూ మల్లెపూల సువాసనకి మనసులో మెదిలే మధురోహలు తలచుకుంటూ ముసిముసిగా నవ్వుకుంటున్న మనోహరి తల తిప్పి చూసింది.

పోస్ట్‌మేన్ ఏదో కవరుని మడిచి గేటు సందులో గుచ్చి వెళ్లిపోతు న్నాడు.

గబగబా వెళ్లి తీసుకుంది దాన్ని.

అందమైన అక్షరాల్లో తన పేరే ఉంది కవరు పైన. 'తనకు ఉత్తరమా? ఎవరు రాసుంటారబ్బా?' అనుకుంటూ కవర్ని వెనక్కి త్రిప్పి 'ఫ్రమ్ అడ్రస్' చూసింది.

అంతే..! మదిలో ఒదిగిన మోహభావాల మల్లియలు ఒక్కసారిగా మత్తుగా గుబాళించినట్లయి పులకింతలతో ఆమె మేను క్షణంపాటు తుళ్లిపడింది. వెనక్కి

**శృంగార కథల పోటీలో బహుమతి అందుకున్న రచన**

తిరిగి లేడిపిల్లలా ఇంట్లోకి పరిగెత్తింది.

''అమ్మాయ్..మనూ! ఎక్కణ్ణుంచే ఉత్తరం?'' అంటూ అడుగుతున్న బామ్మను పట్టించుకోకుండా గబగబా తన గదిలోకి వెళ్లి తలుపులు వేసేసుకుని, మంచంపై బోర్లాపడుకొని


**యస్వీ కృష్ణ**


అలుపు తీర్చుకుంటూ చేతిలోని కవరు వంకే మురిపెంగా చూస్తూండిపోయింది కాసేపు.


కెంపుల్లా మెరిసిపోతున్న కళ్ళలోకి కాంతి-సిగ్గుతో నిండిన గులాబీ మొగ్గల్లాంటి బుగ్గల మీద పడి మరింత మిసమిసలాడుతూంటే ఆనందంతో వేగాన్నందుకుంటున్న హృదయ స్పందనని అతికష్ట మ్మీద అదుపులోకి తెచ్చుకుంటూ కవర్ చించి లోపల్నుంచి ఉత్తరాన్ని బయటకు తీసింది.

అప్రయత్నంగా దాన్ని తన పెదవులకి అద్దుకొని, విప్పి చదవడం మొదలెట్టింది.

''నా మానస హారిణీ..మనోహరీ!

ఎలా వున్నావు? నీకేం...బాగానే వుంటావు. నాకు తెలుసు. పెళ్ళి కానంతవరకూ అమ్మాయిలంతా 'పెళ్ళీ, తాళీ, మొగుడూ' కావాలంటూ కలవరిస్తారు. తీరా పెళ్ళయ్యాక..జరిగిన పెళ్ళిని తలుచుకుంటూ, మెళ్ళోని తాళిని తడుముకుంటూ, ఏవేవో ఊహలతో తీరిగ్గా కలలు కంటూ హాయిగా ఉంటారే తప్ప...'మొగుడి' గురించి మాత్రం పట్టించుకోరు. నువ్వూ అంతే!

మగవాణ్ణి..మరి, నా సంగతేమిటి? నీలా కలలు కంటూ పడుకుందామని ఎంత ప్రయత్నిం



చినా.. ఊహు- నిద్రే పట్టడం లేదు. కళ్ళు తెరిచినా, మూసినా నాకు నువ్వే కనిపిస్తున్నావు.. ఏం చేయను?

అసలీ పెద్దలెందుకు పిల్లల మనసుల్ని అర్థం చేసుకోరు? ట్వెంటీ ఫస్ట్ సెంచరీలో కూడా ఈ మూఢ నమ్మకాలేమిటీ? మన పెళ్ళయిన పదహారు రోజులకి 'పండుగ' లెవెల్లో జరగాల్సిన మన 'శోభ నాన్ని' కూడా క్యాన్సిల్ చేసేసి, ఆచారసాంప్రదాయాల పేరిట 'ఆషాఢం' వచ్చిందంటూ నిన్ను తీసుకెళ్ళిపోయారు.

పరుగుతీసే ప్రవాహాన్నీ, ఉరకలేసే కుర్ర మనసునీ ఊరుకోమంటే ఊరుకుంటాయా?

మనోహరీ.. నీకెలా ఉందోగానీ, నాకు మాత్రం ప్రతీ రాత్రీ జాగారమే! పగలు ఆఫీసు పనిలో కూడా ధ్యాస నిలవటం లేదు. పదే పదే నువ్వే గుర్తొస్తున్నావు.

అన్నట్టూ.. నీకింకో సంగతి చెప్పాలి. ఏంటో తెలుసా? నువ్వు నా దగ్గర లేవన్న దిగులుతో గడ్డం పెంచేసుకొని, శాలువా కప్పుకొని మన మేడ మీదెక్కి 'మేఘసందేశం' సిన్మాలో నాగేశ్వర్రావులా 'ఆకాశ దేశాన, ఆషాఢ మాసాన..' అంటూ నేను పాడుకుంటూంటే ఎదురింట్లో ఉండే ఆ 'కుర్ర పిల్ల' (నువ్వు 'గుజ్జుప్పిల్ల' అని నిక్‌నేమ్ పెట్టావు చూడూ.. ఆ పిల్ల!) జానెడు పొడవున్న పొట్టి నిక్కరూ, చేతుల్లేని టైటు టీషర్టూ వేసుకొని వాళ్ళ కాంపౌండ్‌లో టెన్నిస్ ఆడ్తూ నా వంక చూసి 'దిల్ సే' సినిమాలో 'మలైకా' లాగా 'ఛయ్య.. ఛయ్య..' అని పాడ్తూ గంతులేస్తోంది. నన్ను వెక్కిరిస్తోందో, కవ్విస్తోందో తెలీడం లేదు గానీ.. నాకు మాత్రం- ఈ విరహాన్ని తట్టుకోలేక ఎక్కడ తప్పటడుగేస్తానో.. నని భయంగా వుంది.

సో.. చివరాఖరికి నేను చెప్పేదేమిటంటే... నాలోని ఈ 'కలకలం' తగ్గి, మనసులోని 'కలవరం' సద్దుమణగాలంటే ఒక్కసారి మనం కలుసుకోవాలి.

'అమ్మో.. పెద్దవాళ్ళకి తెలిస్తే?' అంటావు ఇది చదవగానే... నాకు తెలుసు! కాబట్టే.. వాళ్ళకి తెలీకుండానే కలుసుకుందాం. ఈ ఆదివారం నేను మీ ఊరికొస్తాను. ఊరి చివరున్న 'వేణుగోపాలస్వామి' గుడిలో సాయంత్రం నాల్గుగంటలకి నీకోసం ఎదురుచూస్తూ ఉంటాను. ఇంట్లోవాళ్ళకి ఏదో ఒకటి చెప్పి రా! తప్పకుండా వస్తావు కదూ?

'కాదు.. కూడదు.. ఆషాఢమాసం కాబట్టే ఆచారం ప్రకారం ఈ నెల చివరిదాకా కలవలేను' అంటావా? సరే.. నీ యిష్టం! ఎదురింటి 'గుజ్జుప్పిల్ల' కవ్వింపుకో... మనసులోని 'విరహం' చేసే తొందరకో 'టెంప్ట్' అయిపోయి 'వాత్స్యాయన కామసూత్రాల కాంపిటేటివ్ టెస్ట్'కి ప్రాక్టికల్స్ మొదలెట్టేస్తానేమో! అదే జరిగితే నీ కాపురం 'టైటానిక్' ఓడలా మునిగిపోతుందేమోనని నా భయం!

మనోహరీ.. ఒక్కసారి నిన్ను కలిసి, తనివితీరా నీతో మాట్లాడితేగాని.. నా మనసు కుదుటపడదు. అర్థం చేసుకుంటావు కదూ!

ఆదివారం గుడిలో నీకోసం ఎదురు చూస్తూ ఉంటాను.

మనం కలుసుకునే ఆ మధుర క్షణాల కోసం తపించిపోతూ...

ప్రేమతో...

నీ

మనో'బాసు'.. దేహ'దాసు'

'వాసు'

ఉత్తరం చదవటం పూర్తిచేసిన మనోహరి అలాగే ఉండిపోయింది కాసేపు. ఆనందం.. ఆందోళన.. ఆరాటం- కంగారూ కలగలసిన భావాలతో ఆమె మనసంతా నిండిపోయింది.

''మనూ.. మనూ..'' గది బయటనుంచి బామ్మ కేకలు విన్పించాయి.

గభాల్న ఉత్తరాన్ని తలగడకింద దాచి, లేచివెళ్ళి తలుపులు తీసింది.

''ఎక్కణ్ణుంచి వచ్చిందే ఉత్తరం?'' ఆరా తీస్తున్నట్లుగా అడుగుతూ లోపలికొచ్చింది బామ్మ.

''ఉత్తరమా.. ఏ ఉత్తరం?'' ఏమీ తెలీనట్టు కంగారుగా అంది మనోహరి.

''నాకు తెలుసులేవే.. నేన్చూడలేదనుకున్నావా?'' అంటూ వచ్చి మంచం మీద కూర్చొని, ''చెప్పు.. ఎక్కణ్ణుంచి?'' అంది.

మనోహరి నిట్టూర్చింది. ''చెప్పి ఏం లాభంలే?'' అంది నిర్లిప్తంగా.

బామ్మ చేయి ముందుకి చాచి ''ఏదీ.. ఇటివ్వు ఆ ఉత్తరం!'' అంది.

మనోహరి కోపంగా చూసింది.

''ఎందుకూ.. చదువుతావా?''

''ఏం చదవలేననుకున్నావా?'' అంతే ఫోర్స్‌గా అంది బామ్మ.

మనసులోని భావాల్ని అదుపు చేసుకుంటున్నట్లుగా రెండు క్షణాలు కళ్ళు మూసుకుంది మనోహరి. తర్వాత బామ్మవంక తేరిపార చూస్తూ అంది.

''ఓ మాటడుగుతాను చెప్పవే బామ్మా! తాతయ్యతో నీ పెళ్ళాయ్యాక కూడా ఇలాగే ఆషాఢ మాసం వెం.. ట.. నే.. వచ్చిందా?''

అసలు విషయమేంటో అర్థంకా

## మెహబూబా ఊర్మిళ

**అమితాబ్ అలనాటి సూపర్ హిట్ చిత్రం 'డాన్' తాజాగా షారుఖ్ ఖాన్‌తో రీమేక్ అయింది కదా! ఆ పాత డాన్‌లోని హిట్ సాంగ్ 'ఏ మేరా దిల్ ప్యార్ కా దీవానా' పాటకి పాత సినిమాలో హెలెన్ డాన్స్ చేస్తే కొత్త డాన్‌లో కరీనా కపూర్ డాన్స్ చేసింది. అలాగే 'షోలే'ని రామ్‌గోపాల్ వర్మ రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో కూడా హెలెన్ డాన్స్ చేసిన 'మెహబూబా మెహబూబా' పాటకి ఊర్మిళ మతోండ్కర్ డాన్స్ చేస్తున్నట్టు బాలీవుడ్ సమాచారం.**



నట్లు చూసిందావిడ.

మనోహరి తన మనసులోని భావాల్ని అస్పష్టంగా వెలికితీస్తూ..''బామ్మా! ఈ సమయంలో నాకు ఏవేవో చాలా చెప్పుకోవాలని ఉందే! కానీ నా మనసులోని విషయాల్ని అర్థం చేసుకునే వాళ్ళెవరూ లేరిక్కడ! నువ్వే నాకిప్పుడు ఆపద్బాంధవిలా కన్పిస్తున్నావు.

చెప్పు బామ్మా..నేను ఆడపిల్లనైనంత మాత్రాన పెళ్ళయ్యాక మల్లెపూల సువాసన, అగరొత్తుల పరిమళం..పాల వయస్సూ, పండు వెన్నెలా..చల్లగాలీ, కొంటె ఊహలూ..ఇవేవీ గుర్తుకురావా? అన్నీ వదిలేసిన సన్యాసినిలా ఉండగలనా?'' అంది.

అది విని పకపకా నవ్వింది బామ్మ.

ఈసారి మనోహరి చూసింది అర్థంకానట్లు.

''ఎందుకే నవ్వుతావు? నేనింత 'ఇదిగా' చెప్తూంటే నీకు వేళాకోళంగా ఉంది కదూ! అవున్లే... నీకేం- అన్ని 'ముచ్చట్లూ' తీర్చేసుకుని, 'అంతా' అయిపోయి ఏ బాధా లేకుండా ఉన్న ముసల్దానివి! మరి, నేను? పెళ్ళయినా..కనీసం ఒక్క రాత్రయినా మొగుడితో గడపని కన్నెపిల్లని! ఏవో కొంపలు మునిగిపోతున్నట్టుగా 'ఆషాఢ మాసం' అంటూ నన్నిక్కడికి తీసుకొచ్చి పడేశారు. ఏదో ఒక 'సాకు'తో నన్ను మీ దగ్గరే ఉంచుకోవాలన్నదే మీ ఉద్దేశమైతే..అసలు నాకు పెళ్ళెందుకు చేశారే? ఆపు..ఆపింక నీ నవ్వు! నన్నూ, నా ఏడుపూ చూస్తుంటే నీకు నవ్వొస్తోందా?'' ఉక్రోషంగా అంది.

''ఔనే పిచ్చిదానా! నీ మాటలు వింటూంటే నిజంగానే నవ్వొస్తోంది నాకు. మల్లెలూ, వెన్నెలూ..పాలూ, పండ్లూ అంటున్నావ్! నిజానికి అసలు మాటలు అవికావు. నవ్వులూ, సిగ్గులూ..ముద్దులూ, కౌగిలింతలూ..అను, నాకు తెలీదా నీ మనసేమిటో...నేను అర్థం చేసుకోలేనా నీ బాధేమిటో!'' అంటున్న బామ్మ దగ్గరికి చేరి ఆవిడ ఒడిలో తల పెట్టుకుని కూర్చుంది మనోహరి.

''బామ్మా! ఈ ఆషాఢమాసం ఎప్పుడెప్పుడు పూర్తవుతుందా..అని నేనూ ఎదురుచూస్తున్నాను. కానీ, నేనిక్కడ హాయిగా ఉన్నట్లనిపిస్తోందట ఆయనకి!'' అంది.

''ఆయనా..? ఆయనెవరే?'' ఆశ్చర్యంగా అడిగింది బామ్మ.

''ఆయనే బామ్మా!''

''ఆయనంటే?''

''ఛీ..పో..నీకు నిజంగా తెలీనట్టూ! ఆయనంటే..'' అంటూ సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ ''మావారు!'' అంది మనోహరి- బామ్మ ఒడిలో మరింత ఒదిగిపోతూ.

''ఓహో...అదా సంగతి! నువ్వింతగా మెలితిరిగిపోతున్నావంటే ఈరోజు వచ్చిన ఉత్తరం మీ 'ఆ..య..న' దగ్గర్నుంచే అన్నమాట! ఇంతకీ ఏమని రాశాడే?''

''మగవాళ్ళు కదా..ఏమైనా రాస్తారు. నువ్వే చూడు!'' అంటూ తలగడ కింద దాచిన ఉత్తరాన్ని తీసి ఆవిడ చేతిలో పెట్టింది మనోహరి.

దాన్ని గబ గబా విప్పి చదివిన బామ్మ- ''అమ్మో! సొంత పెళ్ళామైతే మాత్రం..ఇంట్లోవాళ్ళకి చెప్పకుండా ఒంటరిగా రమ్మని రాస్తాడా? పైగా..ఆషాఢమాసం?!'' అంటూ బుగ్గలు నొక్కుకుంది.

''ఆదివారం నాకోసం గుడిలో ఎదురుచూస్తుంటానని రాశారు. ఈరోజు శనివారం... అంటే..రేపే!'' స్వగతం లాగా బామ్మకి విన్పించేట్లు నసిగింది మనోహరి.

''అయితే..వెళ్తావటే? మీ అమ్మానాన్నకి తెలిస్తే ఇంకేమైనా ఉందా?'' అంది బామ్మ ఆశ్చర్యపోతూ.


''అందుకే కదే..వాళ్ళకేదో ఒకటి చెప్పి రమ్మని రాశారాయన!'' భర్తని సమర్థిస్తున్నట్లుగా అంది మనోహరి.

''వాళ్ళకి నువ్వు ఏదో ఒకటి చెప్పినా- అసలు విషయమేంటో నాకిప్పుడు తెలిసిందిగా! ఈ సంగతి మీ అమ్మానాన్నలకి నేను చెప్పకుండా ఎందుకుంటాను?''

''బామ్మా..నా మనసేమిటో నీకు తెలుస

## పుకార్లని కొట్టేసిన రీమా!

**తెలుగులో 'చిత్రం' సినిమాతో హీరోయిన్ అయిన బెంగాలీ భామ రీమాసేన్ ఇప్పుడు తమిళనాట బిజీ అవుతోంది. తెలుగు యువకుడు విశాల్‌తో ఆమె నటించిన తమిళ సినిమాలు బాగానే విజయం సాధిస్తుండడంతో విశాల్‌తో ఆమె ప్రేమాయణం వార్తలు కోలీవుడ్‌లో గుప్పుమన్నాయి. వాటిని ఆమె తేలిగ్గా కొట్టిపారేస్తోంది. 'సినిమా ఇండస్ట్రీలో ఇలాంటివి సర్వసాధారణం. ఇలాంటి వాటినన్నిటినీ పట్టించుకుంటూ పోతే ఇక కెరీర్ ముందుకెళ్లదు' అని ఈజీగా తీసుకుంటోంది రీమాసేన్.**



న్నావు..నా బాధేమిటో అర్థం చేసుకున్నానన్నావు. అందుకే..నిన్ను నమ్మి ఆయన రాసిన ఉత్తరం నీకు చూపించాను. ఇప్పుడీ విషయం అమ్మానాన్నలకి చెప్పి మేం కలుసుకోకుండా అడ్డుపడ్తావా?'' బ్రతిమాల్తున్నట్లుగా అంది మనోహరి.

బామ్మ వెంటనే బదులివ్వలేదు. మనోహరి ముఖంలోకే చూస్తూండిపోయింది.

''చెప్పు బామ్మా..ఇదేనా నువ్వు నన్ను అర్థం చేసుకున్నది? అసలు..పెళ్ళయిన వెంటనే కొత్త దంపతుల్ని 'ఆషాఢమాసం' వంకతో ఇలా విడదీసి దూరంగా ఉంచాలన్న ఆచారం ఏర్పరిచిందెవరు? వారికి మనసంటూ ఒకటుంటుందని తెలుసా? భార్యాభర్తలు ఒకరినొకరు తనివితీరా చూసుకోకముందే, పరస్పరం పూర్తిగా మనసులు విప్పి మాట్లాడుకోకముందే వాళ్ళ మధ్య ఇలా ఎడబాటు కలిగించడం న్యాయమేనా?''

ఆవేదనగా అంటున్న మనోహరి తల నిమురుతూ నచ్చజెప్పుతున్నట్లుగా అంది బామ్మ-

''పిచ్చి పిల్లా..చెప్తా విను!''

★ ★ ★

మరోసారి వాచీ వంక చూసుకున్నాడు వాసు..నాలుగూ ఐదు నిమిషాలయింది!

ఇంకా రాలేదేంటి..? ఇంతకీ..మనోహరి బయల్దేరిందా లేదా? లేదు...లేదు..బయల్దేరే ఉంటుంది. ఉత్తరంలో రాసిన టైమ్‌కి ఐదు నిమిషాలే కదా ఎక్కువయ్యిందీ..?! దార్లో ఆలస్యమౌతున్నట్లుంది.

తల తిప్పి ద్వారం వైపు చూశాడు. భక్తుల రాక నెమ్మదిగా పెరుగుతోంది.

తను అరగంట క్రితమే వచ్చాడు. అప్పటికి గుడి తలుపులింకా తెరవలేదు. ఆ అరగంటసేపూ మెట్ల మీదే కూర్చున్నాడు. గుడి తెరిచీ తెరవగానే స్వామి దర్శనం చేసుకుని మంటపంలో ఓ చివర కూర్చున్నాడు. భక్తులు వస్తూ ఉన్నారు. కాని, తన 'దేవత' మాత్రం రాలేదింకా.

మనోహరి 'మనోహర' రూపాన్ని స్మరించుకున్నాడొకసారి. అజంతా చిత్రాన్నీ, ఎల్లోరా శిల్పాన్నీ, రామప్పగుడిలోని నాట్యసుందరి సోయగాన్నీ కలబోసి తయారుచేసిన అపురూప సౌందర్యం ఆమెది.

మొదటిసారి మనోహరిని పెళ్ళిచూపుల్లో చూసినప్పుడే..కలలో మాత్రమే కనిపిస్తూ తరచూ తనని మురిపించే తన 'ఊహాసుందరి' తన ముందు ప్రత్యక్షమైనట్లనిపించింది.

అంతే..! వెంటనే తన సమ్మతం తెలిపాడు. ఆ వెంటనే తమ పెళ్ళి జరిగిపోయింది. అంతా బాగానే జరిగింది. కాని, పెళ్ళయిన వెంటనే 'ఆషాఢమాస'మంటూ ఆమెని పుట్టింటికి తీసుకెళ్లిపోయారు వాళ్ళ వాళ్ళు. అదే బాధగావుంది. ఈ విరహవేదన మహాభారంగా వుంది.

విసుగ్గా టైమ్ చూసుకున్నాడు ఇంకోసారి..నాలుగూ ఇరవై ఐదు నిమిషాలు!

మనోహరి ఇంకా రాలేదేంటి..? తను రాసిన ఉత్తరం అసలామెకి అందిందా, లేదా? లేక..ఆ ఉత్తరం వాళ్ళింట్లో వాళ్ళ కంటబడి ఆమెని బయటకి రానీకుండా అడ్డుపడ్డారా? ఏంటో..అంతా అయోమయంగా వుంది.


అంతలో...తన పక్కన ఏదో అలికిడైనట్లనిపించింది.

అప్రయత్నంగా తల తిప్పి చూశాడు వాసు.

అంతే..! ''మీ..మీరా?'' అంటూ కంగారుగా లేచి నిలబడ్డాడు.

## బిజీ బిజీ రంభ!

**భోజ్‌పురి సినిమాల్లో ఈమధ్య నగ్మా తర్వాత బాగా సక్సెస్ అయిన తార రంభ. దాంతో రంభ నటించిన తమిళ, తెలుగు సినిమాల రీమేక్స్ పర్వం భోజ్‌పురి సినిమా రంగంలో మొదలవుతోందిట. ఆమె నటించిన సినిమాల్ని తిరిగి భోజ్‌పురి భాషలో నిర్మించేందుకు అక్కడి నిర్మాతలు తెగ ఉత్సాహం ప్రదర్శిస్తున్నారట. దీంతో భోజ్‌పురి ఫీల్డులో రంభ మరింత బిజీ అవుతుందన్నమాట.**



''చూడమ్మా మనూ! మన పెద్దవాళ్ళు ఏ ఆచారాన్నీ, సాంప్రదాయాన్నీ ఆలోచన లేకుండా నిర్ణయించరే! ప్రతీ దాని వెనకా ఏదో ఒక అర్థం తప్పకుండా ఉంటుంది. అదేంటో తెలుసుకుంటే వాళ్ళెంత ముందుచూపుతో ఆలోచించి ఈ ఆచార సాంప్రదాయాల్ని ఏర్పరిచారో అర్థమవుతుంది''

''అంటే..నిన్నగాక మొన్న పెళ్ళయిన మమ్మల్నిలా విడదీయడం వెనక కూడా ఏదో పెద్ద గూఢార్థముందంటావా?''

''ఔనమ్మా! ఆషాఢమాసంలో కొత్తగా పెళ్ళయిన జంట కలిసి ఉండకూడదన్న ఆచారం ఆ భార్యాభర్తల మంచి కోసమే! వాళ్ళ మధ్య అన్యోన్యత ఇంకాస్త పెరగటం కోసమే!''

''ఏంటే బామ్మా..నువ్వనేది?''

''మనోహరి ఇక్కడికి రావడానికే బయల్దేరింది బాబూ..నేనే వద్దన్నాను''

''బా..బా..మ్మగారా..రా! మరీ..నేనూ-ఇక్క-డ-ఇలా..'' ఏం మాట్లాడాలో తెలీక తబ్బిబ్బయ్యాడు వాసు.

ఆవిడ నింపాదిగా చూసిందతడి వంక. ''తెలుసుబాబూ! నీ ఉత్తరం చూశాను'' అంది.

దొంగతనం చేస్తూ 'రెడ్‌హ్యాండెడ్'గా పట్టుబడ్డవాడిలా 'గిల్టీ'గా ఫీలయ్యాడు వాసు.

''అదికాదు బామ్మగారూ..మనోహరిని ఒకసారి చూడాలన్పించి..ఉత్తరం రాశాను'' అంటూ నసిగాడు.

''ఉత్తరం రాసినందుకు నిన్నూ, అది చదివి ఇక్కడికి రావాలనుకున్న 'మనూ'నీ నేను తప్పు పట్టట్లేదు బాబూ! మీ ఇద్దరి ఆరాటాన్ని అర్థం చేసుకున్నాను. కానీ, ఆషాఢమాసంలో కొత్తగా పెళ్ళయిన జంట కలుసుకోకూడదన్న ఆచారాన్ని పెద్దవాళ్ళు ఎంతో ఆలోచించే నిర్ణయించారు. దాన్ని గౌరవించడం మన ధర్మం!'' అంది.

తన మాటలకి అతడి ముఖంలోని

ప్రతిస్పందనని గమనిస్తూ మళ్లీ అంది-

''చూడు బాబూ! ఈ ఆచారం వెనుక ఎన్నో కారణాలున్నాయి. పెళ్ళి కానంతవరకూ పుట్టింట్లో అల్లారుముద్దుగా పెరిగిన ఆడపిల్ల అత్త వారింట్లో అడుగుపెట్టాక-అక్కడి కొత్త వ్యక్తుల మధ్య, ఆ పరిస్థితులకు అనుగుణంగా ఎలా మసల కోవాలో తెలీక తికమకపడే అవకాశముంటుంది. అందుకే అక్కడి వాతావరణం గురించి తనకి కాస్త అవగాహన కలిగాక.. అందుకు తగ్గట్టుగా ఎలా నడు చుకోవాలో తల్లిదండ్రులు దగ్గరుండి తర్ఫీదు ఇవ్వ డానికి వీలుగా కొత్తగా పెళ్ళయిన అమ్మాయి- ఆ వెంటనే వచ్చే మాసంలో పుట్టింట్లో ఉండాలన్న నియమం పెట్టారు మన పెద్దవాళ్ళు. అంతేగాక..''

వాసు తలెత్తి ఆమెవంక ఆసక్తిగా చూశాడు.

''ఆషాఢం రాగానే తొలకరి వాన మొదలౌ తుంది. వ్యవసాయమే జీవన వృత్తిగా ఉండే ఒక ప్పటి రోజుల్లో తొలకరి వానలు మొదలవగానే భర్తలు వ్యవసాయపు పనుల్లో పూర్తిగా మునిగిపో యేవారు. ఎంత కొత్త దంపతులైనా 'పని ఒత్తిడి' కారణంగా ఆ భర్త తన భార్య పట్ల అంతగా శ్రద్ధ చూపించలేడు. దానివల్ల తను భర్త నిరాదరణకు గురవుతున్నాననే బాధ ఆ భార్యకి కలిగే ప్రమాదం వుంది. దంపతుల మధ్య అలాంటి భావం ఆది లోనే కలగటం వారిమధ్య అన్యోన్యతని దెబ్బతీ స్తుంది. కాబట్టి కొత్తగా పెళ్ళయిన అమ్మాయి ఆషాఢమాసంలో భర్త దగ్గర ఉండడం కన్నా తన తల్లిదండ్రుల దగ్గర ఉండడమే మంచిదని నిర్ణయిం చారు..'' అంటూ ఊపిరి తీసుకోవడానికన్న ట్లుగా ఆగింది కాసేపు.

''..ఇంత విషయముందా బామ్మగారూ?'' ఆశ్చర్యపోతూ అన్నాడు వాసు.

''ఇదే కాదు బాబూ..ఇంకా చాలా ఉన్నాయి!'' అంటూ చెప్పసాగింది.

'' ఋతువుల ప్రకారం జ్యేష్ఠ, ఆషాఢ మాసాలు గ్రీష్మ ఋతువు కిందికొస్తాయి. అంటే..ఈ రెండు నెలలూ వాతావరణం వేడిగానే ఉంటుంది. అంతేగాక..ఆషాఢమాసంలోనే తొల కరి వాన కురుస్తుంది. ఎండలు వెళ్లి పోతూ వర్షాలు మొదలయ్యే సంధికాల మైన ఈ ఆషాఢంలో కొత్తకోడలు అత్త వారింట ఉంటే..అసలే కొత్త ప్రదేశం, పైగా..వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పు...ఆమెపైన ప్రభావం చూపి ఆమెకేదైనా వ్యాధి లాంటిది వచ్చే ప్రమాదముంది. కొత్తగా కాపురా నికొచ్చిన కోడలు అలా రోగానికి గురై మంచాన పడితే అదొక 'అపశ కునం'లా భావించే అవకాశం కూడా ఉంది. అందుకే...కొత్తగా పెళ్ళయిన అమ్మాయి ఆషాఢ మాసంలో పుట్టింట్లో గడపాలన్నది నియమం!''

అప్పటివరకూ తనకి తెలీని, తను వినని విష యాలు ఆవిడ చెబ్తూంటే వింతగా చూస్తూ వినసా గాడతను.

''ఇక..కొత్త దంపతుల ఆరోగ్యం, వారికి పుట్ట బోయే బిడ్డ క్షేమం గురించి ఆలోచిస్తే కూడా ఈ ఆషాఢమాసం భార్యాభర్తలు దూరంగా ఉండ టమే మంచిది. సూర్యుడు మిథునరాశిలో గడిపే ఈ ఆషాఢమాసమంతా వాతావరణంలో ఉండే వేడి, అగ్ని గుణాలు మనుషుల మీద కూడా ప్రభావం చూపిస్తాయి. దానివల్ల దంపతులు ఏదైనా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది.

కాబట్టి అనారోగ్యంతో ఉన్న అమ్మాయి నెల తప్పితే ఆ వ్యాధి ఏ పాపమూ ఎరగని ఆ పిండాని క్కూడా సంక్రమిస్తుంది. అందుకే...ఆషాఢ మాసాన్ని 'శూన్యమాసం'గా నిర్ణయిస్తూ 'ఈ నెలలో కొత్తదంపతుల సంగమం నిషిద్ధం' అని తేల్చారు. అంతేగాక..ఆషాఢమాసంలో ఆడపిల్ల నెల తప్పితే ఆమెకు పుట్టబోయే బిడ్డ సరిగ్గా పదవ నెలలో...అంటే మంచి ఎండలు కాసే వైశాఖమా సంలో జన్మిస్తుంది. ఎండాకాలంలో పుట్టిన సంతా నాన్ని చాలా జాగ్రత్తగా, ఎంతో శ్రద్ధగా సంరక్షిం చాలి. పాలూ, నీళ్ల లాంటి వాటికి కొరత ఏర్పడి సమస్యలు ఎదురుకావచ్చు. కాబట్టి ఆషాఢమా సంలో కొత్తదంపతుల్ని వేర్వేరుగా ఉంచాలని నిర్ణ యించారు'' అంది.

''బామ్మగారూ..ఇంతకాలం ఈ ఆచారాన్ని ఓ మూఢనమ్మకంగానే భావించాను. కానీ..దీనివెనుక ఇన్ని కారణాలూ, ఇంత విషయముందని ఇప్పుడు మీరు చెప్పేదాకా నాకు తెలీదు. పెద్దవాళ్ళు ఎంతో ఆలోచించి నిర్ణయించిన ఈ ఆచారాన్ని కాదని మనోహరిని కలవాలని ప్రయత్నించి చాలా పొర పాటు చేశాను. నన్ను మన్నించండి'' సిన్సియర్‌గా అన్నాడు వాసు.

''అంత పెద్ద పొరబాటేమీ నువ్వు చేయలేదు బాబూ..'మనూ'ని కలిసి కాసేపు మాట్లాడ్డానికే కదా గుడికి రమ్మన్నావ్? ఆషాఢమాసంలో కొత్త దంపతులు కలిసి ఉండకూడదని ఇన్ని ఆంక్షలు న్నాయి గాని..మాట్లాడుకోవడానికి కొద్దిసేపు కలిస్తే వచ్చే నష్టమేమీ లేదు. కానీ..'' అంటూ అర్థోక్తిలో ఆగిపోయిందావిడ.

''కానీ..?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''ఏం లేదు బాబూ..ఎంత ఇష్టమైన వంటక మైనా రోజూ తింటే మొహం మొత్తుతుంది. అలాగే కొత్తగా పెళ్ళయిన భార్యాభర్తల్లో కూడా ఒకరంటే ఒకరికి మొహం మొత్తకుండా ఉండేందుకు ఈ ఎడబాటు తోడ్పడుతుంది. దాంతోపాటు ఒకర్నొ కరు ఎంత ఇష్టపడుతున్నారో ఈ ఎడబాటు వల్లే ఇద్దరికీ తెలిసొస్తుంది.

అంతేగాక...ఒకరికొకరు దూరమైతే ఎంత కష్టంగా ఉంటుందో ఆ స్థితి ఎంత బాధాకరమో ఈ వియోగం వల్లే ఇద్దరికీ అర్థమై..జీవితంలో ఎప్పుడూ విడిపోకుండా అన్యోన్యంగా కలిసుం టారు'' ఆగిపోయిందావిడ.

ఓ క్షణమాగి, అతడి ముఖంలోకి సూటిగా చూస్తూ మళ్లీ అంది-

''బాబూ వాసూ! నీ ఉత్తరం చూసి నిన్ను కల వడానికి బయల్దేరిన మనూ నేను చెప్పిన ఈ విష యాలన్నీ విని ఇంట్లోనే ఆగిపోయింది.

ఇప్పుడు ఇదంతా విన్నాక మనోహరిని ఒకసారి చూడాలని నీకనిపిస్తే చెప్పు..నేను వెళ్లి తనని పంపి స్తాను''

వాసు ఏమీ మాట్లాడకుండా తల వంచుకొని మౌనంగా ఉండిపోయాడు.

అతడి మౌనాన్ని అర్థం చేసుకున్నదానిలా ''సరే..నేను వెళ్లి మనోహరిని పంపిస్తాను బాబూ!'' అంటూ ఆవిడ అక్కణ్ణుంచి కదలబో తూండగా..అప్పుడు..తేటపడిన మనసుతో ఓ నిర్ణయానికొచ్చినట్లుగా అన్నాడు వాసు-

''ఆగండి బామ్మగారూ! ఇన్ని విషయాలు చెప్పారు కాని..ఒక్కటి మాత్రం మర్చిపోయారు మీరు. ఏంటంటే..ఎదురుచూపు తర్వాత లభించే ఫలం ఎప్పుడూ తీయగానే ఉంటుంది అన్న విషయం! ఎదురుచూస్తానండీ..'ఈ ఆషాఢం ఎప్పుడెళ్లిపోతుందా...నా మనోహరిని ఎప్పుడెప్పుడు కలుస్తానా... అని ఆత్రంగా ఎదురుచూస్తుంటాను. నాకు తెలుసు. ఇంతటి నిరీక్షణ తర్వాత జరిగే మా కలయిక చాలా మధురంగా ఉంటుందని! వెళ్లొస్తానండీ!'' అంటూ నమస్కరించి అక్కణ్ణుంచి కదిలాడు.

గుడి మెట్లు దిగి వెళ్లిపోతున్న అతడి వంక ఆప్యాయంగా చూస్తూ తృప్తిగా చిరునవ్వు చిందించిందావిడ.

☆

